


స్వాతంత్ర్యం అనేది ఓ కనిపించని మహా అదృష్టం
అది లేనప్పుడు గాని విలువ తెలియదు

- రవీంద్రనాథ్ ఠాగూర్

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ :
janaswaramnews
@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 135 సంచిక : 135 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (26-02-2023) పేజీలు : 6

## కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇవ్వగలుగుతున్నాం



**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ జనసేన పార్టీ కోసం క్షేత్రస్థాయిలో అహర్నిశలు కష్టపడి పనిచేసే కార్యకర్తల కుటుంబాలు ఆపదలో ఉంటే వారికి అండగా నిలబడాలనే సదుద్దేశంతో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని తీసుకొచ్చారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని, బాధిత కుటుంబానికి 90 రోజుల్లోనే బీమా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం క్షేత్రస్థాయిలో దాదాపు 8,020 మంది వాలంటీర్లు కష్టపడటం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. జనసేన పార్టీ మూడో విడత క్రీయాశీలక సభ్వత్వ నమోదు కార్యక్రమం మొదలై 10 రోజులు పూర్తయిన సందర్భంగా హైదరాబాద్ కేంద్ర కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "జనసేన పార్టీ మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం పండగలా జరగడం, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవడం అభినందనీయం. ఈ నెల 10వ తేదీన ప్రారంభమైన ఈ కార్యక్రమం ఈ రోజుకు 10 రోజులు పూర్తి చేసుకుంది. చిన్నపాటి సాంకేతిక సమస్యలు తలెత్తినా కార్యక్రమాన్ని అందరూ కలిసి కట్టుగా ముందుకు తీసుకెళ్లారు.

**పుట్టెడు దుఃఖంలోనూ ఆ తండ్రి వాలంటీర్ అయ్యాడు.**

పొన్నూరుకు చెందిన సాయిభరత్ అనే క్రియాశీలక కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. ఆ కుటుంబానికి పార్టీ తరఫున రూ. 5 లక్షల పరిహారం చెక్ ఇవ్వడానికి నేనే స్వయంగా వెళ్లాను. ఆ కుటుంబాన్ని ఓదార్చి, అండగా ఉంటామని హామీ ఇచ్చాము.

**వివరాలు 4 లో ...**

## ఆశయ బలంతో త్రికరణ శుద్ధిగా పని చేసే కార్యకర్తలే జనసేన బలం

- **క్రియాశీలక సభ్యులే జనసేన కోర్ ఓటు బ్యాంకు**
- **క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తలకు ఇచ్చే భీమా**
- **దురదృష్టకర పరిస్థితుల్లో ఎంతో మందికి అండగా నిలిచాం**
- **పార్టీ నాయకులతో టెలీ కాన్ఫరెన్స్‌లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్**



**హైదరాబాద్, (జనస్వరం) :** ఇది మన పార్టీ అని భుజాన వేసుకుని ఆశయ బలంతో, త్రికరణ శుద్ధిగా పని చేసే కార్యకర్తలే జనసేన బలం అని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. జనసేన కోసం డబ్బు లేకుండా, ఏమీ ఆశించకుండా మన స్ఫూర్తిగా పని చేస్తున్నారన్నారు. అలాంటి కార్యకర్తల కుటుంబాలకు ఏమైనా చేయాలని ఆలోచించినప్పుడు రెండేళ్ల క్రితం క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించామని, క్లిష్ట పరిస్థితుల్లో కార్యక్రమాన్ని అద్భుతంగా ముందుకు తీసుకువెళ్లగలిగామని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వాన్ని బీమా పథకంగా కాకుండా ఒక కోర్ ఓటు బ్యాంకుగా భావించాలన్నారు. మనసు పెట్టి పని చేస్తున్న పార్టీ వాలంటీర్లని ప్రోత్సహించాలని నాయకులకి సూచించారు. రాబోయే వారం రోజుల్లో కార్యక్రమాన్ని మరింత చురుగ్గా ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. బుధవారం సాయంత్రం పార్టీ పీఏసీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, నియోజకవర్గాల ఇంఛార్జులు, వివిధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా కార్యవర్గం సభ్యులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియపై సమీక్షించి, కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "జనసేన పార్టీ కేవలం 150 మంది క్రియాశీలక సభ్యులతో ప్రారంభమైంది. ఈ రోజు లక్షల మంది రావడం.. గత ఏడాది ఆ సంఖ్య దాదాపు హాఫ్ మిలియన్ కి చేరడం ఆనందం కలిగించే విషయం. బయట సభలు, సమావేశాలకు వెళ్తున్న సందర్భంలో ఉత్సాహంగా వచ్చే కార్యకర్తలు పలు సందర్భాల్లో ప్రమాదవశాత్తు దెబ్బలు తగిలించుకోవడం చూసి.. రాజకీయ ప్రస్థానంలో అండగా ఉన్న వీరికి ఏమైనా చేయగలమా అని ఆలోచన వచ్చింది. ఆ సమయంలో మనోహర్, పార్టీ పెద్దలంతా ఆలోచన చేసి ఒక బీమా పథకం లాంటిది తీసుకురావాలని నిర్ణయించాం. రెండేళ్ల క్రితం క్రియాశీలక సభ్యత్వం ప్రారంభించినప్పుడు. ఎన్నో అపోహలు, అనుమానాలు ఉన్నాయి. అన్నింటినీ అధిగమించి దురదృష్టకర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయిన 106 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున బీమా పథకం కింద అందచేశాం. గాయపడిన 180 మందికి మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కులు అందచేశాం. ఇంటికి సరైన పైకప్పు కూడా లేని పరిస్థితుల్లో పార్టీ మీద నమ్మకంతో రూ.500 సభ్యత్వం స్వీకరించి దురదృష్టకర పరిస్థితులు ఏర్పడినప్పుడు అలాంటి కుటుంబాలకు బీమా పథకం అండగా నిలచింది. క్రియాశీలక సభ్యత్వ నమోదుపై నియోజకవర్గాలు, జిల్లాల బాధ్యులంతా ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలి. ఇది కేవలం పార్టీకి చేస్తున్న సభ్యత్వం కాదు. మీ వెంట నడిచే కార్యకర్తల కోసం, వారి కుటుంబాల కోసం ఒక దీమా అందించే కార్యక్రమంగా గుర్తించాలి. వాలంటీర్లను ప్రోత్సహించాలి. క్రియా వాలంటీర్లుగా చేరిన ఓ లారీ డ్రైవర్ 120 మందికి, టైలర్ 150 మందికి సభ్యత్వాలు చేశారు. తాపీ పని చేసే పని చేసే వ్యక్తి తన బిడ్డల భవిష్యత్తు కోసం అంటూ రూ.2 లక్షల విరాళం ఇచ్చారు. వీరంతా బలమైన వాలంటీర్లుగా తయారై వందల్లో సభ్యత్వాలు చేయిస్తున్నారు. తెలంగాణలో కూడా కార్యక్రమం బలంగా సాగుతోంది. రానున్న రోజుల్లో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా ముందుకు తీసుకువెళ్లాలి. ప్రతి ఒక్కరు ఒక నిర్దిష్టమైన లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగాలి. త్రికరణశుద్ధిగా అనుకున్న లక్ష్యానికి చేరాలని కోరుకుంటున్నాను" అన్నారు.

**క్రియాశీలక సభ్యత్వాన్ని పవిత్రమైన కార్యక్రమంగా భావించాలి : పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**

"క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియను ఒక పవిత్రమైన కార్యక్రమంగా

**వివరాలు 4 లో ...**

## క్రియాశీలక కార్యకర్తల బీమా నిమిత్తం

### రూ.కోటి విరాళం అందజేసిన పవన్ కళ్యాణ్

**హైదరాబాద్, (జనస్వరం) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రూ.కోటి విరాళాన్ని అందజేశారు. బుధవారం హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో రూ.కోటి చెక్కును పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్‌కి, కోశాధికారి ఎ.వి. రత్నంలకు అందజేశారు. పార్టీ క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ నమోదు, వారికి ప్రమాద బీమా చేయించే నిమిత్తం రెండు సంవత్సరాలుగా ఏటా రూ.కోటి చొప్పున విరాళాన్ని అందజేస్తున్న పవన్ కళ్యాణ్ మూడో ఏటా తనవంతుగా రూ. కోటి విరాళాన్ని ఇచ్చారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "క్రియాశీలక సభ్య




త్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాలు పంచుకుంటున్న పార్టీ వాలంటీర్లకు అభినందనలు. కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్న జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నాను" అన్నారు.


## విద్యార్థినికి జనసేన ఐ.టీ. విభాగం సభ్యులు ఆర్థిక చేయూత



**హైదరాబాద్, (జనస్వరం) :** నీట్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకుతో మెడిసిన్ సీట్ సాధించి సహాయం కోసం ఎదురు చూస్తున్న విద్యార్థిని గేదల సాయి భవానికి జనసేన ఐ.టీ. విభాగం సభ్యులు ఆర్థిక సహాయం సమకూర్చారు. జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు కొణిదెల నాగబాబు చేతుల మీదుగా రూ.50 వేలు చెక్ విద్యార్థినికి అందజేశారు. జనసేనలో క్రియాశీలకంగా వ్యవహరించే సాయి భవాని తండ్రి గేదల సత్యనారాయణ ఇటీవల కాలం చేయడంతో ఆ కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం చేసిన జనసేన ఐ.టీ. విభాగం సభ్యులను నాగబాబు అభినందించారు. జనసేన ఐ.టి. విభాగం ఛైర్మన్ మిరియాల శ్రీనివాస్, పెన్నమరెడ్డి నాగబాబు, సాధనాల దుర్గబాబు తదితరులు పాల్గొన్నారు.



# 'భగవద్గీత' శతాధిక వృత్త మాలిక.. మానవ పరివర్తన దశ




**'భగవద్గీత' ప్రస్తావన**

హిందూధర్మం సనాతనమైనది, ఎల్లప్పుడూ నూతనమైనది. అజ్ఞాన వివశుడ్కై, అహంకారగ్రస్తుడ్కై, అభిమాన మదోన్మత్తుడ్కై, పశుప్రవృత్తితో పతనం కాకుండా, విద్యా వినయ సంపత్తితో, వివేకంతో, విచక్షణ జ్ఞానంతో, సహనంతో సమాజ సేవచేస్తూ, అణువణువునా భగవంతుణ్ణి దర్శిస్తూ, మాధవునికి అభిముఖంగా జీవి తాన్ని కమ్మని కర్తవ్య భావనతో గడపమని, ఋగ్వేదం నుంచి ఈనాటి ఉత్తమ సాహిత్యం వరకు మానవునికి ప్రభోదం లభిస్తూనే ఉంది. చక్కని సంస్కారంతో మానసికంగా అంతఎత్తు ఎదిగి శ్రద్ధతో ఉపయోగించుకున్నా వారు ఉన్నారు. పెడచెవిని పెట్టి సంశయాత్ముల్కై, శాంతికి ఎంతో దూరంగా జీవన సమరం చేస్తున్న వారు ఉన్నారు. ఏవిధమైన భేదభావన లేకుండా "లోకాస్సమస్తాస్సుఖినో భవంతు" అని భూలోకంలో ఉండి, ఇతర లోకలన్నింటికి సుఖం, శాంతి కలగాలని ఆకాంక్షించిన జాతి మన భారత జాతి. తన సుఖాన్ని పక్కకునెట్టి తోటివారి సుఖాన్ని ముందు ఆలోచించే ఉదాత్తమైన సంస్కారం, చరిత్ర మనకు అమూల్యాభరణాలు. భగవంతుని వ్యక్తస్వరూపమైన ఈ సమాజాన్ని సేవించడం ద్వారా మాధవ సేవ చేయాలని పరిత పించిన ద్కైవ పరంపర మనది. ఇలాంటి మహోదాత్తమైన ధర్మానికి, మన తత్వశాస్త్రం మూల స్తంభంలాంటిది. భారతీయ తత్వశాస్త్ర సారమే భగవద్గీత. ప్రస్తానత్రయంలో భగ్వద్గీతకున్న స్తానం అద్వితీయం. మన సమస్యలకు భగవద్గీత పరిష్కారం మార్గం చూపిస్తుంది. భగవద్గీతకు ఎన్నెన్నో అనువాదాలు, వ్యాఖ్యానాలు, వివరణలు, టీకలు ప్రపంచ భాషలన్నింటిలో వెలిశాయి. మరీ విస్తారముగా, మరీ సంగ్రహముగా కాకుండా, చక్కని సాధనతో, అను భూతితో కావలిసిన విశేషాలను ప్రస్తావిస్తూ సాగిన వివరణలు శిష్టా సుబ్బారావు రాసిన 'తాత్పర్య దీపిక'లో వివరించారు.

**భగవద్గీత మూల గ్రంథం**

ఈ జగత్తులో ఎక్కువగా ఉపయోగకరమైన గ్రంథాలు ఎన్ని ఉన్నా, సకల వేదోపనిషత్తుల సారమై, మానవాళికి బహు ళార్థ సాధకంగా ఉండటానికి జగద్గురువైన శ్రీకృష్ణ భగవా నుడు తన భక్తుడ్కైన అర్జునుడికి,ఆ తర్వాత సమస్త మాన వాళికి చేసిన దివ్యోపదేశంగా ప్రస్తావించబడిన ఈ భగవ ద్గీత ఒక్కటే అన్నింటిలో ఉత్తమమైనది గాను, హైందవ ధర్మ ప్రామాణికం గాను, సర్వజనామోదాన్ని పొంది, నిత్య నూతనంగా ఎలుగొందుతుంది. దేవభాష అయిన సంస్కృ తములో ఏడు వందల మూల శ్లోకాలతో రచించబడిన ఈ 'భగవద్గీత' అనే దివ్యోపదేశం మొదట ఆ వేద వాఙ్మయం అందుబాటులో ఉన్న కొద్దిమందికే పరిమితమై, ఆ భాషా పాండిత్యం లేని అనేక మందికి అర్థం కాలేకపోయింది. అయితే భగవద్గీతలోని సంస్కృత మూల శ్లోకాలను సాక్షా త్తు భగవంతుణ్ణి వాక్కుగానే భావించిన కొందరు శాస్త్రకా రులు, భాషావేత్తలు మాత్రం ఆ శ్లోకాలను యధాతథం గానే ఉంచి, వాటి అర్థాలను, వ్యాఖ్యానాలను మాత్రము ప్రపంచవ్యాప్తంగా తమవైన, తమకనువైన అన్ని భాషల్లోకి అనువాదించటమో లేక అన్వయించటమో చేయటము వలన ఈ భగవద్గీత అనేది ఒక 'విశ్వ గ్రంథము'గా విరాజిల్లుతుంది. కురుక్షేత్ర యుద్ధభూమిలో క్షణికావేశంతో విజ్ఞత కోల్పోయి, యుద్ధం చేయడానికి విముఖత చూపిం చిన అర్జునునికి, ప్రియసఖుడు, బంధువు, సారథి అయిన శ్రీకృష్ణుడు ఆత్మజ్ఞానాన్ని తెలిపి కర్తవ్యం బోధించి,తన విశ్వరూపాన్ని చూపించిన మహత్తర సన్నివేశం. మానవ జీవన విధానం, ఈ జన్మలో అడుగడుగున ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గం, జన్మాంతర ముక్తిసాధనకు కావలసిన యోగ విధానాలు తెలియజెప్పే ఏకైక గ్రంథం. భగవద్గీత అనేది వ్యాస మహర్షి మహాభారత ఇతిహాసం లోని భీష్మపర్వంలో ఏడువందల శ్లోకాలతో రాయబడిన అమృత కలశం. ఈ గ్రంథం ప్రపంచంలో డెబ్బైకంటే ఎక్కువ భాషలలోనికి అనువాదించారు. సంస్కృత గ్రంథ ము ఆధారంగా తెలుగులో కవిత్రయం రాసిన 'ఆంధ్ర మహాభారతం'లో ఈ సన్నివేశాన్ని సంఖ్యాపరంగా అతి కొద్ది పద్యాలతోనే పూర్తి చేశారు. భగవద్గీత ముఖ్యంగా మాన వులకు వారి వారి స్వభావాలను బట్టి జ్ఞాన, భక్తి, కర్మ అనే మూడు మార్గాలను సూత్రీకరిస్తుంది. అలాగే అది మనుష్యుల యొక్క వీరత్వాన్నీ, ధీరత్వాన్నీ, ఉదారత్వాన్నీ ప్రస్తావించి, వాటిని సాకారం చేసుకోవటానికి అం దుబాటులో గల వివిధాల్కైన యోగ సాధన విధానాలను సూచిస్తుంది. భగవద్గీత ముఖ్య ఉద్దేశ్యం ఏమిటంటే మాన వాళి నేపథ్యంలో వారు ప్రదర్శించే న్కైజాన్ని విశ్లేషించి వారిలో ధర్మమనే భావనను ప్రతిష్టించటమే. భగవానుడు ధర్మము, ధర్మ సంస్థాపన, ధర్మ సంరక్షణ, ధర్మాచరణ వంటి అనేక అంశాలను ప్రస్తావించటం ద్వారా ఇప్పుడు మనము పాటిస్తున్న హిందూ ధర్మానికి నాందీ ప్రస్థావన గాను ఏ భగవద్గీతను ఉటంకించవచ్చు. మహాత్మా గాంధీ భగవద్గీత గురించి చెప్పుతూ "భౌతిక యుద్ధ వర్ణనమనే నెపంతో ప్రతి మనిషి హృదయంలో జరిగే పోరాటాన్ని చిత్ర రంజకంగా చేసి కళ్ల ముందుంచిన చరిత్ర కాకపోతే దాయాదుల ఉచితానుచితాలను నిర్ణయించటానికి 'గీత' వంటి మహాగ్రంథము వ్రాయనవసరము లేదు. ఈ శరీరం లో ఉన్న ఆసురీ ప్రవృత్తులే కౌరవులు,ద్కైవ ప్రవృత్తులే పాండవులు. మంచి చెడుల మధ్య ఘర్షణ జరుగుచుం డడం అందరికీ అనుభవంలో ఉన్న విషయమే కదా!" అన్నారు. గీత మానవ జీవన సరళిని నియంత్రిస్తూ,జీవన గమనాన్ని సత్యమైన, చేరువైన గమ్యాన్ని చూపుతుంది. భగవద్గీతను లోతుగా అర్థం చేసుకోవటానికి ప్రయత్నించే కొద్దీ నిత్యా వ్యావహారిక జీవితంలోని అనేక సమస్యలకు సమాధానాలు, పరిష్కారాలు గోచరిస్తాయి. సృష్టిలో ఏ రచ నన్కైనా అరమార్థం పరమాత్ముని తత్వాన్ని బోధించడమే. ప్రస్థానత్రయంలో ఉపనిషత్తులు, బ్రహ్మ సూత్రాలు ఒక స్థాయివారికి మాత్రమే అయితే, గీత సామాన్య ప్రాథమి కుల్కైన సాధకులకు కల్పవృక్షము లాంటిది. భగవద్గీతను మించిన అనుష్టాన వేదాంతం మరొకటి ఈ ప్రపంచంలో లేదు. ఇంద్రియాలను, మనస్సును, బుద్ధిని ఏకంచేసి ఆత్మలో లీనము చేయటానికి, ఆచరణ యోగ్యమైన ఆధ్యాత్మిక మార్గాన్ని చూపిన ఆదర్శ గ్రంథం 'భగవద్గీత'. సామాన్య పాఠకునికి సులభంగా, సరళముగా, ఆశక్తిపరముగా, వివే చన పరముగా సాగిన పద్యాలు 'భగవద్గీత శతాధిక వృత్త మాలిక' కావ్యంలో ఉన్నాయి. ఇందులోని ముఖ్యమైన శ్లోకాలను పద్య మాలికలుగా కృష్ణ చరణాలకు సమర్పి ంచారు కవి పోలుదాసు నరసింహారావు. మూల శ్లోకాలకి తేట మాటల తెలుగు పద్యాల సరళ సౌందర్యానికి సొబ గులు అద్దిన ఉదాహరణలు మనకు దర్శనమిస్తాయి. మూల శ్లోకంలో "కర్మన్యే వాధికారస్తే మాఫలేషు కదాచన/మా కర్మ ఫలహేతూ ర్భూర్మాతే సంగోతుస్వ కర్మణి" ఇలా కని పిస్తుంది. తెలుగు పద్యముగా చూస్తే "మర్మమెరింగి నట్లు యిన మానవులందరు కర్మబద్ధులే/కర్మ యనంగ నేమిటన, కర్తగ నీ విధి నిర్వహించుటే...." అంటూ తేట తెలుగులో వృత్తమాలికను పద్యరూపకంగా అందముగా అల్లినాడు నరసింహారావు. మరొక మూల శ్లోకంలో "పత్రం" పుష్పం ఫలం తోయం యోమే భక్తా ప్రయచ్ఛతి/తదహం భక్త్యుప హృతమష్ణామి ప్రయథాత్మనః" అంటూ ఉంటుంది. తెలు గు పద్యంలో "కామితమేమి లేక చిత్తమున కల్మషమన్నది లేక భక్తితో /తామిడు పత్ర పుష్ప ఫల తోయముల్కైనను నాకు ఇష్టమే..." అని చక్కటి పద్యాన్ని మనోహరంగా పలి కించి నాడు పోలుదాసు. సామాన్య ప్రజలకు కూడా పాడు కుంటూ భక్తి పారవశ్యాన్ని పెంచుకునే ద్రాక్షాపాకంలో సాగి న వీరి పద్యాలు భక్తి రస భావ శబలతకు ప్రమాణాలుగా చెప్పవచ్చును.

**పద్యకవి పోలు దాసు నరసింహారావు జీవిత ప్రస్తానం**

ఈయన వృత్తిరీత్యా రక్షణ పరిశోధన రంగములో శాస్త్ర పరిశోధనలో శాస్త్రవేత్తగా,ప్రవృత్తి పరముగా ఆధ్యాత్మిక జీవన పరిశోధకులు, అన్వేషకులు, అన్వేషణ అస్తిమూ లాల్లో ఇంకిపోయిన నరసింహారావు గీత శాస్త్రాన్ని మధి ంచి దానిలోని కొన్ని ప్రధానాంశాలు కమ్మని తెలుగుదనం అద్ది రమణీయమైన పద్య వ్యాఖ్యానం రాశారు. నరసింహా రావు చీరాల, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పోలుదాసు ఆది లక్ష్మమ్మ, లక్ష్మయ్య దంపతులకు 21.09.1955లో జన్మిం చాడు. వీరికి నిర్మల అనే ఆవిడతో వివాహం జరిగినది. యజ్ఞప్రియ, శ్రావణి, రామారావు అనేవాళ్ళు సంతానం గా ఉన్నారు. భారత రక్షణ శాఖ నుంచి శాస్త్రవేత్తగా ఉద్యోగ విరమణ గావించి హైదరాబాద్‌లో నివాసము ఉంటు న్నారు. వీరు రచించిన గ్రంథాలు 1. ప్రోడక్ట్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ మేడ్ ఈజీ 2.ది రియలిజం ఆఫ్ ల్కైఫ్ 3. శతాధిక సూక్తి ముక్తావళి అనే రచనలు చేసి సమాజానికి అందించి, పాఠకుల మనసుకు చేరువైనారు అనడంలో ఎటువంటి సందేహం లేదు.

**'భగవద్గీత' శతాధిక వృత్తమాలిక – అంశాల విశ్లేషణ**

ఈ భగవద్గీతలోని మొదటి అధ్యాయమైన 'అర్జున విషాద యోగము'లో కురుక్షేత్ర రణస్థలిలో రథ సారథిగా వ్యవ హరించే శ్రీకృష్ణుడు తన రథి అయిన పార్థుని మనస్సులో ఒకవైపు తనవారిని తన చేతులతోనే చంపబోతున్నాననే అపరాధ భావనను, అట్లాగే ఈ యుద్ధము ద్వారా తన బంధువులందరిని తాను పోగొట్టుకోబోతున్నానన్న భయా న్ని కలిగిస్తాడు. దానితో యుద్ధ విముకుడ్కైన అర్జునుడిని యుద్ధోన్ముఖుని చేసే క్రమలో ఈ మహాభారత యుద్ధమ నేది యుగధర్మ నిర్వహణలో నారా యణుడ్కైన తనకూ, క్షాత్రధర్మ నిర్వహణలో నరుడ్కైన అర్జునునకూ తప్పదని, దానివలన ఎలాంటి పాప దోషాలు అంటవని నచ్చుజెప్పే ప్రయత్నాన్ని ఆరంభిస్తాడు. "అటు హరి సంధి మాటలను అందరు పెద్దలు సమ్మతించగా/చిటపటలాడి కౌరవులు ఛిద్రము చేసిరి సంధి యత్నముల్..." అంటూ శ్రీకష్ణ పరమాత్ముడు పాండవుల పక్షాన నిలబడి సంధికోసం కౌరవుల దగ్గరికి వెళ్లి నచ్చుజెప్పే ప్రయత్నంలో ఈ పద్యాన్ని పోలుదాసు నరసింహారావు చక్కటి ప్రతిభను చూపిం చారు. తరువాత వచ్చే సాంఖ్య యోగం, కర్మయోగం, జ్ఞాన యోగములనే మూడు అధ్యాయాలలో దేహము, అశాశ్వతత్వాన్ని, ఆత్మ యొక్క శాశ్వతత్వాన్ని ప్రస్తావిస్తూ ఎవరికైనా తాము చేసే కర్మల ఫలితాల గురించి ఆలో చించకుండా ఎవరి కర్మలను వారు నిర్వర్తించటమే అత్యు త్తమ అనుసరణీయ విధానమని వివరిస్తాడు. జ్ఞానులు సేవించటం ద్వారా జ్ఞాన సముపార్జనను, యోగ సాధన ద్వారా వ్యక్తిగత సామర్థ్యాన్ని ఎలా పొందవచ్చో వివరిస్తాడు. ఐదవ అధ్యాయమైన కర్మ సన్యాస యోగంలో కర్మాచరణము, కర్మ సన్యాసము అనే రెండు నిష్టల గురించి ప్రస్తావించి అందులో కర్మాచరణమే మానవునకు ఆచరణీయమని నిర్ధారిస్తాడు. అలాగే ధర్మ,కర్మ నిర్వహణలో జ్ఞాన, దేహ, చిత్తేంద్రియాల పాత్రను, ప్రభావాన్ని,వాటిని నియం త్రించే మనస్సును నిగ్రహించడం ఎలాగో ఆరవ అధ్యాయ మైన ఆత్మ సంయమన యోగంలో వివరిస్తాడు శ్రీకృష్ణుడు. ఏడవ అధ్యాయమైన జ్ఞాన విజ్ఞాన యోగంలో వాస్తవికత స్వభావాన్ని, వాస్తవంలా అనిపించే భ్రమ అనేది ఎలా ఉంటుందో వివరిస్తాడు. సంపూర్ణ వాస్తవికతను అభివ ర్ణిస్తూ అది తానే(భగవంతుడే)అన్న పరమ సత్యాన్ని గ్రహించటమే విజ్ఞానమని ఉపదేశిస్తాడు. ఇక ఎనిమిదో అధ్యాయమైన అక్షర పరబ్రహ్మ యోగంలో ఈ ప్రపంచము ఎందుకు? ఎలా అంతమౌతుందో వివరిస్తూ,మానవుడు తన అవసానదశలో ఎలాంటి మంచి ఆలోచనలను కలిగి ఉండాలో ఉద్భోధిస్తాడు ఆ భగవానుడు. విషయ వాంఛల పట్ల ఇలా పద్యంలో కనిపిస్తుంది. "తనువును వీడు కాలముల తత్వరహస్యమెఱుంగు యోగితా/నొనరుచు యజ్ఞ, దాన, తప, నిష్టల చేసేడి పుణ్యకర్మల...". ఈ అధ్యాయంలో కృష్ణుడు కాల తత్వాన్ని ప్రస్తావిస్తూ తన అద్భుత సృష్టిలో తాను తప్ప ఏ ఒక్కరు,అలాగే ఏ ఒక్కటి శాశ్వతము కాద న్న నిష్ఠుర సత్యాన్ని అర్జునుని ద్వారా మానవాళికి తేట తెల్లము చేస్తాడు. శాశ్వతుడ్కైన తనను చేరుకోవటమే ప్రతి ఒక్కరి పరమలక్ష్యం కావాలని ఈ అక్షర్ బ్రహ్మ యోగంలో సూచిస్తారు భగవానుడు. మానవునికి దేహాంత కాలములో తనను స్మరించడం ఎంత ముఖ్యమో,అది ఎలాంటి సద్గతిని అందిస్తుందో వివరిస్తాడు. అనునిత్యం తనను నమ్మి కొలిచే వారికి తాను సులభ సాధ్యుడనని చెపుతూనే, అవసాన దశలో ఓంకార శబ్దాన్ని ఉచ్చరించినంత మాత్రా న మానవుడు మోక్షాన్ని సాధించవచ్చునన్న మెలుకువను కూడా ఈ అధ్యాయంలో అందిస్తాడు కృష్ణుడు. తర్వాతి తొమ్మిదో అధ్యాయమైన రాజవిద్య,రాజగుహ్య యోగము, విభూతి యోగములలో భగవంతుని దివ్యశక్తి ఎలా ఉంటుందో, అది ఈ విశ్వాన్నంతటికి ఎలా ఆధీనంలో ఉంచు కుంటుందో అన్న విషయాన్ని,అన్ని తాన్కై,తనలో సర్వదేవతలు ఉన్నారన్న అవగాహనను కలిగిస్తాడు కృష్ణ డు. అలాగే ఈ సృష్టిలోని చరాచర వస్తువులు అన్ని తనలోనే ఉన్నాయని, అన్నింటా తానే నిండి ఉన్నానని అర్జును నికి

## ఎడిటోరియల్

ప్రత్యక్షంగా నిరూపించటం అనేది చాలా అద్భుతమైన విశ్వరూప సందర్శన యోగముగా భగవద్గీతలోని పదవ కొండోవ అధ్యాయము విభూతి యోగం,విశ్వరూప సంద ర్శన యోగము వాసికెక్కినదిగా చెప్పవచ్చును. "నరవర! నేడు నీవు కను నాదు చతుర్భుజ విష్ణు రూపమున్ / సరి యగు తత్వ జ్ఞానముచే సాధ్యము నీకిదనన్య భక్తితో" అంతకు ముందు వరకు తన గురించి, తతత్వాన్ని గురించి, తన విభూతుల గురించి కేవలం శ్రవణ మాధ్యమ ములోనే వివరించిన భక్తుడ్కైన అర్జునుని ధన్యుడిని చేస్తాడు. శ్రీకృష్ణుడు అర్జునునికి దివ్యదృష్టి ప్రసాదిస్తాడు. అనేక రూపాలతో, అనేకమైన ఆయుధాలతో, దివ్యాభరణాలతో అంతటా తాన్కై, ఈ విశ్వంలోని అన్ని సంభావాలకు, వ్యవహారాలకు పరమకారణమైన విశ్వాత్ముడుగా ఆ దేవుణ్ణి ఎంతో ఘనంగా కీర్తిస్తాడు.

ఇంకా పన్నెండవ అధ్యాయమైన భక్తి యోగములో మానవుడు భగవంతుని పట్ల అనుసరించాల్సిన వివిధముల్కైన భక్తి మార్గాలను, వాటిని అనుసరించాటానికి పాటించ వలసిన వేర్వేరు విధి విధానాలను ప్రస్తావించటం జరిగి ంది. భక్తిని కలిగి ఉండటం కూడా ఒక యోగమే. యోగ మంటే ప్రాప్యము కానీ ఏద్కైనా భాగ్యము ప్రాప్తించటమే. అయితే ఆ భాగ్యము ఎలా సంభవం అన్న విషయాన్ని భగవానుడు ఉపదేశించినది. భక్తి యోగముగా పిలువబడే భగవద్గీతలోని ఈ పన్నెండవ అధ్యాయములోనే. మరో పదమూడవ అధ్యాయములో క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగ యోగంలో శ్రీకృష్ణుడు జీవునికి సంబంధించినంతవరకు అనిత్య మైన శరీరానికి, నిత్యమైన ఆత్మకు గల భాగస్వామ్యాన్ని, అలాగే ప్రకృతి పురుషుల మధ్య ఉండే సామరస్యాన్ని విశదీకరిస్తాడు. పద్యకవి పోలుదాసు నరసింహారావు ప్రతి పద్యంలో తన చతురతను, పాండిత్యాన్ని అలవోకగా ఛం దోబద్ధముగా అలంకారప్రాయంగా భగవద్గీత శతాధిక వృత్తమాలికను భగవంతునికి ప్రేమతో అర్పించారు. మరొక పదునాలుగు అధ్యాయమైన గుణత్రయ విభాగ యోగంలో భగవానుడు సత్వ, రజో, తమో గుణాలంటే ఏమిటో? అవి జీవులపై ఎలాంటి ప్రభావాన్ని కలిగి ఉం టాయో అనే విషయాన్ని అర్జునునికి బోధపరుస్తాడు. తర్వా త వచ్చే పురుషోత్తమ ప్రాప్తి యోగములో భగవానుడు తన స్వభావాల్కైన సర్వజ్ఞతను, సత్యత్వాన్ని, నిత్యత్వాన్ని, సర్వ వ్యాప్తిత్వాన్ని విశదకరించి, ఈ ప్రపంచ వృక్షానికి మూలాలు దివిలోను, పత్రాలు, భువిలోను విస్తరించి ఉన్నట్లు అభివర్ణిస్తాడు. పదహారవ అధ్యాయమైన ద్కైవాసుర సంపద్విభాగ యోగములో మానవునిలోని ద్కైవిక,రాక్షస గుణాలను గుర్తించి వాటిలోని రాక్షస గుణాల్కైన కామ, క్రోధ, మోహాదులను వదిలి వేయవలసినదిగా అర్జునునికి సూచిస్తాడు కృష్ణుడు. తర్వాతి పదిహేడవ అధ్యాయమైన శ్రద్ధాత్రయ విభాగ యోగములో శ్రీకృష్ణుడు మనుషులందు శ్రద్ధ అనేది వారి అంత:కరణ రీతులను బట్టి సాత్వికము, రాజసము, తామసము అని మూడు విభాగాలుగా ఉండు నని విభజించి, వాటితోపాటు వాటి విధి విధానములను, పర్యవసానములను గురించి వివరిస్తాడు. ఈ భగ్వద్గీత లోని చివరి అంటే పద్దెనిమిదవ అధ్యాయమైన మోక్షసన్యాస యోగమును ఇంతకు ముందు ప్రస్తావించబడిన అన్ని యోగాల పునఃశ్చరణగాను, వాటిలో వివరించబడిన అన్ని విషయాల మదింపునుగాను, సమగ్ర క్లుప్తంగా వివ రించడం జరిగిందిగా భావించవచ్చును. విరుద్ధ ద్వంద్వాల పట్ల సమదృష్టిని కలిగి ఉండి కర్మాచరణములో కర్తవ్య మాత్ర భావనను కలిగి, కర్మఫలాపేక్ష రహిత జీవనాన్ని గడిపి, మనుజుడు తాను చేసే ప్రతి కర్మ ఫలితము ఆ పరమాత్మకు మాత్రమే చెందునని గ్రహించి, తనను తాను ఆ భగవంతునికే అంకితము చేసుకోవాలని శ్రీకృష్ణుడు అర్జునుడి ద్వారా సమస్త మానవాళికి ప్రబోధించి, "అర్జునా!నా ఉపదేశము పూర్తి అయినది. నీవు అంతా విని, నీ సంశయాలన్ని తీర్చుకున్నావు కనుక పరమరహస్యమైన ఈ జ్ఞానమును గ్రహించి ఇక నీ కర్తవ్య నిర్వహణకు సిద్ధము కమ్ము" అని అదేశిస్తాడు.

ఇలా ఈ 'భగవద్గీత' శతాధిక వృత్తమాలిక పద్య కావ్యముగా రచించిన పోలుదాసు నరసింహారావు సులభతరముగా పాఠకులకు అర్థమయ్యే రీతిలో రాయడం చాలా గొప్ప విషయం. ఈ భగవద్గీతను కనుక ఎవరికి వారు చదువుతూ అర్థం చేసుకోగలిగితే, అర్థం చేసుకుంటూ ముందుకు సాగితే, ఎవరి జీవితము వారికే కనిపిస్తుంది. ఇందులో ప్రతి మానవుని జీవనస్థితికి కారణము, అలాగే తరుణోపాయం కనిపిస్తాయి. నీ లక్ష్యం, నీవున్న స్థితి, నీ లక్ష్యాన్ని చేరుకోవటానికి నీవు అనుసరించాల్సిన మార్గము నీకే స్ఫురిస్తాయి. ఒక్కసారి ఈ మూడు అంశాలను ఎవరికి వారు అర్థము చేసుకొని తమతమ జీవితాలకు అన్వయించుకొని, తనను తాను సమన్వయము చేసుకుంటూ, తనను తాను సంస్కరించాలి. తన పరమ లక్ష్యమైన పరంధామాన్ని ఈ జన్మలోనే చేరుకోగలిగితే మానవుని జీవితానికి అంత కన్నా ఏమి కావాలి. ఈ భగవద్గీత ఫలశ్రుతి అంత కన్నా ఏముంటుంది.

డా.ఓర్సు రాయలింగు
9849446027

# మాతృభాషను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏపీ ప్రజలపై ఉంది

- సామాజిక న్యాయం అంటూ బీసీలను మోసం సీఎం చేస్తున్నారు
- సీఎం జగన్ ముమ్మాటికి బీసీల ద్రోహి
- జనసేనపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకర్గ ఇంఛార్జి, నగర అధ్యక్షుడు పోతిన మహేష్



**విజయవాడ, (జనస్వరం) :** మాతృభాషను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏపీ ప్రజలపై ఉందని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పశ్చిమ నియోజకవర్గ ఇంఛార్జి, నగర అధ్యక్షుడు పోతిన మహేష్ అన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గంలో నిర్వహించిన మీడియా అయన మాట్లాడుతూ మాతృభాషను రక్షించుకోవాల్సిన ఆవశ్యకత రాష్ట్ర ప్రజలపై ఉందని, సీఎం జగన్ పాలనలో ప్రజలను పక్కదారి పట్టిస్తూ మాతృభాష తెలుగుకు తెగులు పట్టించారని, ఎమ్మెల్సీలుగా 11 మందికి బీసీలకు పదవులు అంటూ మరొకసారి బీసీలను సామాజిక న్యాయం పేరిట మోసం చేస్తున్నది సీఎం జగన్ అని, శాసనమండలి ఎప్పుడైనా రద్దు అవుతుందని, శాసనమండలి రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన సీఎం జగన్ శాసన మండలిలో ఎమ్మెల్సీ స్థానాలను ఏ విధంగా భర్తీ చేస్తారని, రద్దు కాబోయే శాసన మండల్లో బీసీలకు ఇచ్చిన 11 ఎమ్మెల్సీ పదవులు తుమ్మితే ఊడిపోయే పదవులు లాంటివి, దీనివల్ల బీసీలకు ఒరిగే ప్రయోజనం ఏమీ లేదని, సామాజిక న్యాయం అంటూ బీసీలను మోసం చేస్తున్న సీఎం జగన్ ముమ్మాటికి బీసీల ద్రోహి అని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 10 శాతం రిజర్వేషన్లు తగ్గించి 16,800 బీసీలు రాజ్యాంగబద్ధంగా పదవులు కోల్పోయేలా చేసిన సీఎం వైయస్ జగన్ ముమ్మాటికి బీసీల ద్రోహి అని, సీఎం జగన్ ప్రభుత్వంలో కుల చేతివృత్తులను ఏనాడైనా ఆదరించారా? అని పెళ్లి కానుక పథకంలో అనేక నిబంధనలను చేర్చి బీసీ ఆడపిల్లలను మోసం చేసిన సీఎం జగన్ ని ఎద్దేవా చేశారు.

## జీవో నెం.1ను రద్దు చేసుకోవాలి



**విజయవాడ, (జనస్వరం) :** జీవో నెంబర్.1ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలని, ఈ జీవో ప్రజాస్వామ్యం పై కత్తి పెట్టడమేనని, సీఎం జగన్ నియంతృత్వ పోకడలకు నిలువెత్తు నిదర్శనమని, సీఎం జగన్ ది బ్రిటిష్ డిఎన్ఏ అని, అందుకనే దేశం నుంచి బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన తదుపరి కూడా ఆ పాలకుల జీవోలను నేడు అమలు చేస్తున్నారని, జగన్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉన్నందున ప్రతిపక్షలా గొంతు నొక్కేందుకే ఈ జీవో జారీ చేశారని, ఇటువంటి దుర్మార్గమైనటువంటి జీవోను రద్దు చేయకపోతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని, ఈ జీవోను రద్దు చేసేంత వరకు రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ప్రజలు కలిసి ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఎంబీవీకే పౌర హక్కుల సంఘం వారు నిర్వహించిన సదస్సుకు జనసేన పార్టీ తరఫున మద్దతు తెలియజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి విజయవాడ నగర అధ్యక్షులు, పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకట మహేష్. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస రావుతో కలసి పోతిన వెంకట మహేష్ జీవో నెంబర్ వన్ రద్దు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏబీఎన్ రాధాకృష్ణ నీ వికృత చేష్టలు, నీచమైన రాతలు మానుకో : జయరాం రెడ్డి



**అనంతపురం (జనస్వరం) :** ఏబీఎన్ రాధాకృష్ణ ఆర్కే విత్ వీకెండ్ అనే కార్యక్రమం ద్వారా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రస్తావన తెచ్చి నిధులు గురించి మీ పత్రికలో మీరు ప్రచురించిన నీచమైన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి ధ్వజమెత్తారు. 2014 నుంచి 2019 దాకా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి, జనసేన పార్టీ గురించి దుష్ట ప్రచారాన్ని మేమింకా మర్చిపోలేదు. మీరు మీ రాజకీయ పార్టీకి మంచి చేసే కోసం జనసేన పార్టీని పావుగా వాడుతామంటే మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. జనసేన అధ్య క్షుడు పవన్ కళ్యాణ్ పట్ల, జనసేన పార్టీ పట్ల మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా.. వికృత క్రీడలు ఆడిన కేవలం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఈరోజు వ్యతిరేక ఓటు చీలనివ్వనంటున్నారు. ఏబీఎన్ రాధాకృష్ణ నిన్ను నీ రాజకీయ పార్టీని కేవలం జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కోసం భరిస్తున్నామన్నారు. ఇప్పటికైనా నీ వికృత శ్రేష్టలు, నీచమైన రాతలు మానుకోకపోతే భవిష్యత్తులో నీవు.. నీ రాజకీయ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటాయని నీకు తెలియజేస్తున్నామని హెచ్చరించారు.

## జనసేన పార్టీ "ఒక్క అవకాశం" మహా సంకల్ప యాత్ర



**అమలాపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ "ఒక్క అవకాశం" మహా సంకల్ప యాత్ర.. 3వ రోజు అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి గ్రామంలో, అంబటి వారి పేట, కేతవారిపాలెం, వింజే వారి పేట, అప్పారివారిపాలెం, బొండాల చెరువులో జరిగింది. ప్రతీంటికి అధ్యక్షుల వారి సిద్ధాంతాలను మనోగతాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు అలాగే పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలు అలాగే రాబోయే రోజుల్లో పవన్ కళ్యాణ్ చేయబోయే వివిధ కార్యక్రమాలు పేద ప్రజలకు చేయబోయే మంచి మంచి పనుల గురించి వివరించారు. అలాగే పవన్ కళ్యాణ్ ఇంతవరకు చేసిన మంచి పనులు ఉదాహరణ స్వభావంతో పేద కుటుంబాలకి యాక్సిడెంట్లుగా ఇబ్బంది పడిన కుటుంబాలకి, కౌలు రైతుల కుటుంబాలకి లక్ష రూపాయల ఆర్థిక సాయం వంటి కార్యక్రమాలను ప్రతీఇంటికి వివరిస్తూ 2024 ఎన్నికలలో పవన్ కళ్యాణ్‌కి ఓటేయమని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు, ఉండ్రు భగవాన్ దాస్, నాయకులు వాకపల్లి వెంకటేశ్వరరావు, ఆకుల సూర్యనారాయణ మూర్తి, మునిసిపల్ కౌన్సిలర్ పడాల నానాజీ, డీఎస్ఎన్ కుమార్, నల్లా వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రాజేష్, అల్లాడ రవి, పోలిశెట్టి బాబులు, వీర మహిళలు తిక్క సరస్వతి, కరాటం వాణి, గుండుమోగుల లక్ష్మీ, నూకల రాజా, గట్టెం వీరు, పోలిశెట్టి మహేష్, నల్లా మూర్తి, గొకరకొండ కుమార్, రేకపల్లి మణికంఠ, నక్కా నవీన్, కొండ్రు బాబి, ఎన్.శ్రీను, పిల్లా రవి, బెండా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రియాశీలక సభ్యత్వ నమోదుకు ప్రజల్లో ఆదరణ



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన మహేష్ ఆదేశాల మేరకు స్థానిక 51వ డివిజన్లో డివిజన్ అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శని ఆదివారాల్లో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి ప్రజల్లో ఆదరణ లభిస్తుందన్నారు. జనసేన పార్టీ పై ప్రజల్లో మంచి ఆలోచన ప్రారంభమైందని రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ విజయమే లక్ష్యంగా నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిళ్ళా శివ, సాయి నాగోతి, నవీన్, సాయి కళ్యాణ్, బత్తుల రాము తదితరులు పాల్గొన్నారు.

## నారీస్వరం

### ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న వైసీపీ

ప్రజాస్వామ్య బద్ధంగా అధికారం చేపట్టి ప్రజలను పాలించటం అంటే బటన్ నొక్కి ఖాతాల్లో డబ్బులు వేయటం అనుకుంటున్నారు నేటి పాలకులు. 'ఏరు దాటేదాక ఓడ మల్లయ్య, ఏరు దాటాక బోడి మల్లయ్య' అన్నట్లు ఓట్లను నోట్లతో కొని సంపాదించిన అధికారం ప్రజలను అవసరం తీరాక పట్టించుకోవటం లేదు. కోట్ల ప్రజల ఆకాంక్షలు ఆశలు అడియాసలే.

పరిపాలనలో తప్పులను లోపాలను గత ప్రభుత్వాల తప్పులుగా నెత్తివేయటం ప్రశ్నిస్తే పాలన యంత్రాంగంలో పదవులు నిర్వహిస్తున్న మంత్రులు, వారి సామంతులు, వంది మాధి గదులు నోటికి వచ్చినట్లు తిట్టడం, ఒకరి మీద ఒకరు బురద జల్లటం ఆనవాయితీ అయింది. పరిధులు దాటి పదవుల స్థాయి మరిచి బూతుల పంచాంగం అందుకొని విలువ పోగొట్టుకుంటున్నారు.

కళ్ల ముందు ఏ తప్పు జరిగినా, అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించే తత్వం ఉండి తీరాలి. రాజకీయ నాయకులు అర్హత ఉంటేనే పదవుల్లో ఉండాలని నిలదీసే ధైర్యం, వందల వేల కోట్లను స్కాములు చేస్తూ ప్రజాధనాన్ని మింగేస్తూ, అన్యాయంగా దోచేస్తుంటే చూస్తూ ఉండటం అవివేకం అవుతుంది.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలు, విధి విధానాలు, వ్యవస్థల్లో లోపాలను ప్రశ్నిస్తే, ప్రశ్నించినా వారిపై పగబట్టి కక్ష్య తీర్చుకుంటున్నారు. ఇదేమని అడిగితే అరెస్టులు చేస్తున్నారు. ఎవరో ఒకరు పూనుకొని ప్రశ్నించకపోతే నియంతృత్వమే అవుతుంది కానీ ప్రజాస్వామ్యం కాదు. ప్రశ్నించాల్సిన ప్రత్యర్థి పార్టీలు, బాధ్యత గల పౌరులు మౌనంగా ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. ప్రశ్నించడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను, కష్టాలను ఎదుర్కోలేక చాలామంది నిశ్శబ్దంగానే ఉంటున్నారు. అందరూ నాకెందుకు అనుకుంటే వ్యవస్థలు నిర్వీర్యం అవుతాయి. కాబట్టే పాతికేళ్ళ ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో, కొత్త తరం రాజకీయ శక్తిగా ఎదుగుతున్న జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, తప్పులుంటే వెల్లడి చేస్తూ, నిజాలను నిగ్గుతేలుస్తూ ప్రభుత్వానికి ప్రత్యర్థిగా మారింది. ఏ రాజకీయ పార్టీకైనా మనుగడ కొనసాగాలంటే మరో రాజకీయ పార్టీని ఎదగనివ్వదు. కానీ ఎన్ని రకాల సమస్యలు సృష్టించినా, అవరోధాలు సృష్టించి అడ్డుకున్నా ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తుంది.

ఏ తరహా యుద్ధమైనా చేయటానికి సిద్ధం అంటూ నిరంతర పోరాటం చేస్తూనే ఉంది. దాడులు చేసినా, జైలుకు పంపినా, కేసులు పెట్టినా నిర్భయంగా నిజాలను వెలికితీస్తూనే ఉంది. విధానాలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు, విమర్శలు చేస్తూ విలువలు మరిచి విజ్ఞత లేకుండా పరుష పద జాలం ఉపయోగించటం. ప్రజోపయోగమైన అభివృద్ధి చూపలేరు కానీ పనికిరాని వితండవాదం చేస్తారు. ఆఖరికి ముఖ్యమంత్రి సైతం తన స్థాయిని మరిచి జనసేన పార్టీని రౌడి సేన అని సంభోదించటం అనుచితం.

అసమర్థ పాలన కొనసాగిస్తూ, అప్పులు కుప్పలుగా చేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టి ఏదో ఘనకార్యం చేస్తున్నట్లు ఆర్భాటాపు ప్రచారాలు చేయటం తప్ప ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పలేక మాటలు, చేతల ఎదురు దాడులు. ప్రభుత్వాధినేత మొదలు, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన 151 మందిలో నేర చరిత్ర లేని వారిని వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. అసలు నేర చరిత్ర అనేది వైసీపీలో అదనపు అర్హతగా మారిపోయింది. ఆర్థిక నేరాలకు గాను 16 నెలలు జైలు శిక్ష అనుభవించి, బెయిలుపై ఎన్నికల్లో అధికారం చేపట్టి, వారం వారం కోర్టు వాయిదాలు ఏదో ఒక కారణంతో గైర్హాజరు అయ్యే ముఖ్యమంత్రి, ప్రజల కోసం ప్రజా క్షేత్రంలో తన దైన శైలితో ప్రస్థానం సాగిస్తూ జనసేన పార్టీ ప్రజాదరణ పొందుతుంటే జీర్ణించుకోలేక ఇలాంటి తప్పుడు ప్రేలాపనలు చేస్తూ గడిపేస్తున్నారు. అన్యాయం జరిగితే ఆగేది లేదు అసహాయులకు అండగా ఉంటూ ప్రశ్నించే హక్కును దెబ్బతీయడానికి పాలకవర్గాలు ఎంత ప్రయత్నించినా ఎక్కడా రాజీ పడకుండా తమ లక్ష్య సాధన లో నిమగ్నమై పోరాడుతూ సాగుతోంది.. జనసేన

**తూర్పు దిక్కు ఎరుపెక్కి**
**మార్పు కొరకు తల ఎత్తి**
**ప్రశ్నించే హక్కే ఈ జనసేన**
**కళ్ళు తెరిచి ఎలుగెత్తి**
**కుళ్ళు కడగా యువశక్తి**
**నిలదీసే హక్కే ఈ జనసేన**

\- నారీస్వరం

(మొదటి పేజీ తరువాయి)

# ఆశయ బలంతో త్రికరణ శుద్ధిగా పని చేసే కార్యకర్తలే జనసేన బలం

ముందుకు తీసుకు వెళ్లాలి. రాజకీయాల్లో ఎవరూ ఇటువంటి కార్యక్రమం చేపట్టలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ విష యంలో పార్టీ అధ్యక్షుల వారికి అంతా రుణపడి ఉంటాం. ఈ ఏడాది కూడా ఈ మహత్తర కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ రూ.కోటి విరాళం అందిం చారు. ప్రతి జిల్లాలో కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఉంది. ఈ ఏడాది ఇప్పటి వరకు 70 వేల మంది కొత్తగా క్రియాశీలక సభ్యులుగా చేరారు. సోమవారం నుంచి అధ్యక్షుల వారి సూచన మేరకు అంతా సభ్యత్వాలు నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తున్నాం. నాయకులంతా క్షేత్ర స్థాయిలో పర్యటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల”ని తెలిపారు.

## కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇవ్వగలుగుతున్నాం

ఆ తల్లిదండ్రులు పుట్టెడు దుఃఖంలో ఉండి కూడా పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగమయ్యారు. ఆ యువకుడి తండ్రి వాలంటీర్ గా మారి చాలా మంది సభ్యత్వం నమోదు చేసుకునేలా చేస్తున్నాడు. పవన్ కళ్యాణ్‌పై ఉన్న అభిమానంతో ఒక ఆటో డ్రైవర్, ఒక లారీ డ్రైవర్, చదువుకునే కుర్రాడు, ఓ ఉద్యోగి... ఇలా చాలా మంది వాలంటీర్లగా మారి అధ్యక్షులవారి ఆశయ సాధన కోసం పని చేస్తున్నారు. వాళ్లంత మనందరికీ ప్రేరణగా నిలబడుతున్నారు.

క్రియాశీలక సభ్యత్వం అందరికీ మంచి అవకాశం

క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం యువతకు మంచి అవకాశం. రేపొద్దున్న సర్పంచుగానో, ఎంపీటీసీగానో, శాసనసభ్యుడిగా పోటీ చేయాలనుకునే యువతకు ఇది ఉపయోగపడుతుంది. పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనేలా చేస్తుంది. మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 22వ తేదీన సమీక్షిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తారు” అని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుల వారి రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్, పార్టీ ఐటీ సెల్ చైర్మన్ మిరియాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జనసేనలోకి చేరిన ఇతర పార్టీ యువకులు



**మంగళగిరి (జనస్వరం) :** కొపురావు కాలనీ చెందిన పలువురు జనసేనాని మీద అభిమానంతో పార్టీ సిద్ధాంతాలు ఆశయాలకి ఆకర్షితులై జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు సమక్షంలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేనాని మీద అభిమానంతో పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకి ఆకర్షితులై పార్టీలో చేరటం జరిగిందని, రానున్న రోజుల్లో నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసి పవన్ కళ్యాణ్‌ని రానున్న ఎన్నికల్లో సీఎం అయ్యే విధంగా, అలాగే నియోజవర్గంలో పార్టీ గెలుపు కోసం మనందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు.

# వినుతా కోట ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పర్యటన

**శ్రీకాళహస్తి (జనస్వరం) :** క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలో గాంధీ వీధి నందు ఇంటింటికీ పర్యటించి క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి వివరించారు. అలానే ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడం లేదని, పారిశుధ్యం సమస్యలతో సతమతం అవుతున్నట్టు, స్ట్రీట్ లైట్లు సరిగా పని చేయడం లేదని, నిత్యావసర ధరలు పెరగడం వలన సామాన్యులు ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు పుష్ప, జనసైనికులు భాను, పెంచలయ్య, గుర్రప్పా, శ్రీనివాసులు, కుమార్ పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మార్పు కోసమే జనసేన పార్టీని స్థాపించారు : పోతిన మహేష్



**విజయవాడ (జనస్వరం) :** జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాలు రాజకీయాలలో మార్పు కోసం బాధ్యతాయుతంగా పనిచేసే యువతకు అవకాశాలు కల్పించడంతో పాటు, ఒక తరానికి అవకాశాలు కల్పిస్తూమరొక తరానికి వారధిగా నిలవడం జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశమని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు, పశ్చిమ నియజకవర్గ ఇంఛార్జి పోతిన మహేష్ అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు, బుధవారం ప్రెస్ నోట్ ను విడుదల చేసారు. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ఆశయాలను నమ్మి మమేకమవుతున్న ప్రజలు లక్షలాదిమంది యువత పవన్ కళ్యాణ్ వెంట నడుస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ సారధ్యంలో బలంగా నిర్మాణాన్ని రూపొందించుకుంటూ క్షేత్రస్థాయిలో బలపడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ రాష్ట్ర భవిష్యత్తుని కాపాడటం కోసం, వైయస్సార్సీపి విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం నిస్వార్ధంగా నిరంతరం కృషి చేస్తున్నారు. జనసేన పార్టీలో ప్రతి ఒక్కరూ ఎంతో బాధ్యతాయుతంగా పార్టీ కోసం పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి సాధన కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం పనిచేయాల్సినటువంటి కీలక తరుణమన్నారు. నగరంలో పార్టీ ఇచ్చిన పదవీ బాధ్యతలను ఎవరు పరిధిలో వారు నిర్వహించాలని, అందుకు భిన్నంగా పరిధి దాటి ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకునే అధికారం, పరిధి ఎవరికి లేవని తెలిపారు. మూడో విడత క్రియాశీలక సభ్యత్వం నమోదు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రస్తుత తరుణంలో పార్టీ ఆమోదం లేకుండా స్వయం ప్రకటిత నాయకులు సొంతంగా కార్యక్రమాలు రూపొందించుకుంటూ పార్టీని గందరగోళపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని తెలియజేశారు. ఇచ్చిన పదవీ బాధ్యతలకు భిన్నంగా పరిధి దాటి పార్టీ భవిష్యత్తు ప్రయోజనాలను దెబ్బతీసే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గాయని మంగ్లీ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పాటను చిత్రీకరించడాన్ని ఖండించిన వినుత కోటా



**శ్రీకాళహస్తి (జనస్వరం) :** ఇటీవల ప్రముఖ గాయని మంగ్లీ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో తన యూట్యూబ్ చానెల్ కోసం ఒక పాటను చిత్రీకరించడాన్ని ఖండిస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా తమ నివాస వద్ద మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీకి శ్రీకాళహస్తి గుడి ఏటీఎం అయిపోయిందని, డబ్బులు ఇస్తే సంప్రదాయాలను, కట్టుబాట్లను మంటగలిపేలా షూటింగులు చేయిస్తారా!! మంగ్లి యూట్యూబ్ చానెల్ కోసం ఆలయ ప్రతిష్టను దెబ్బ తీస్తారా! డబ్బులిస్తే గుడిని కూడా ఎవరికైనా అమ్మేస్తారా అని ధ్వజమెత్తారు. గత ఎన్నో ఏళ్లుగా ఆలయం లోపల వీడియోల చిత్రీకరణ నిషేధం ఉంది, ఇటీవల ప్రత్యేక జీ.ఓ ద్వారా ఫోన్లు నిషేధమన్నారు. మీడియాకి సైతం గుడిలో వీడియోలు, ఫోటోలు నిషేధం అని చెప్పి, ఇప్పుడు ఏ స్వలాభం కోసం అనుమతి ఇచ్చారో తెలపాలన్నారు. ఆలయం లోపల కాల భైరవుడు, స్ఫటిక లింగం, 500 రూపాయల రాహకేతువులు పూజ మండపం, చాతుర్ మాడ వీధుల్లో, ఉుంజల్ మడపం వద్ద ఎంతో పవిత్రంగా భావిస్తారు. అలాంటి ప్రదేశాల్లో కూడా సాంప్రదాయాన్ని మట్టి కలిపి నృత్యాలు చేస్తూ ఆలయ పవిత్రతను కాలరాసారు అని విమర్శించారు. ఏదైనా భక్తి ఛానల్ కోసం చేశారా అంటే అదీ కూడా కాదు, కేవలం వ్యక్తిగత యూట్యూబ్ చానెల్ కోసం గుడిని వాడుకుంటారా అని ప్రశ్నించారు. ఈ సంఘటన పై శ్రీకాళహస్తి ప్రజలు, శివయ్య భక్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు అన్నారు. తక్షణమే ఎమ్మెల్యే, ఎండోమెంట్ కమిషన్ వారు ప్రజలకు క్షమాపణ తెలిపి, ఆ యూట్యూబ్ చానెల్ నుండి విడియో ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు.

# క్రియాశీలక సభ్యత్వాలు చేయిస్తున్నాడని జనసైనికుడిపై వైసీపీ నాయకుల దాడి



**అవనిగడ్డ (జనస్వరం) :** అవనిగడ్డ నియోజకవర్గం చల్లపల్లి మండల పరిధి లోని పుచ్చగడ గ్రామానికి చెందిన దళిత జన సైనికుడు బొంతు గణేష్పై రాత్రి దాడి చేసిన వైసిపి పార్టీ నాయకులు. జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలకు కష్టపడుతూ జనసేన పార్టీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాడనే ఉద్దేశంతో తన మీద కక్ష్య గట్టిన స్థానిక వైసీపీ నాయకులు. చిన్న గొడవను పెద్దది చేసి తల పగల కొట్టి 12 కుట్లు పడడానికి కారణం అయిన వైసీపీ నాయకులను కఠినంగా శిక్షించాలని జనసేన నాయకులు కోరారు. జనసైనికులకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఎదుర్కొడానికి సిద్ధం గా ఉందని తెలియజేసి గణేష్ని మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పి ంచి, జనసేన నాయకులు పరామర్శించారు.

# కష్టాల ఊబిలో చేతి వృత్తిదారులు

## కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 284వ రోజున 47వ డివిజన్ దూదుల వారి వీధిలో జరిగింది. ఈ ప్రాంతంలో ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని దూదుల వారి వీధి ప్రాంతంలో అనేక మంది చేతి వృత్తిదారులు నివసిస్తున్నారని, అనాది కాలంగా తమ కుటుంబ పరంగా, కులపరంగా వస్తున్న వృత్తులను వదలలేక, వేరే పనులు చేయలేక బ్రతుకు బండిని లాగుతున్నారన్నారు. ప్రభుత్వం నుండి వీరికి కనీస ప్రోత్సా హం లేదన్నారు. ఒక్కొక్కరిని కదిలిస్తే ఒక్కో బాధ చెప్తున్నారని, కోవిడ్ తదనం తర పరిణామాల్లో తాము అప్పుల పాలు ఎలా అయిందో వివరిస్తున్నారన్నారు. కొన్ని కుల వృత్తులకు, చేతి వృత్తులకు మాత్రమే చేయూత క్రింద ప్రభుత్వం ఏడాదికి 10 వేల రూపాయల నగదు సాయం చేస్తోందని, ఆ సాయాన్ని కూడా అనేకమంది నకిలీ ధ్రువపత్రాలను పొంది తీసుకుంటున్నారని కానీ నిజమైన చేతి వృత్తులపై ఆధారపడిన తమకు మాత్రం అందట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేతంరెడ్డి వినోద్ రెడ్డి వారిని సముదాయిస్తూ ఈ కష్టాలు ఎన్నో రోజులు నిలవవని, వచ్చే ఎన్నికల తర్వాత పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కానున్నారని, ఆ దిశగా అందరి ఆశీస్సులు కావాలని, పవనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలువాయి గ్రామ సమస్యలను తీర్చాలి



**నెల్లూరు (జనస్వరం) :** కలువాయి గ్రామంలో సైడ్ కాలువలు పూడికలు తీయకపోవడం వలన మురుగు నీరు నిలిచిపోయి దోమలు, మరియు దుర్గంధం ఎక్కువ వస్తోందని గ్రామ జనసైనికులు ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త ఎక్కువ నిలువ చేయడం ద్వారా దుర్వాసన భరించలేక స్థానికులు తీవ్ర ఇబ్బంది పడు తున్నారన్నారు. చిన్నపిల్లలు విష జ్వరాల పాలవుతున్నారు. తక్షణమే కాలువ పూడికలు తీయించమని జనసేన పార్టీ తరఫున అధికారులని వినతి పత్రం అందించి సమస్యలను తీర్చమని కోరారు. పలుచోట్ల వీధిలైట్లు వెలగట్లేదని తెలియజేశారు. ఈ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలువాయి మండల అధ్యక్షుడు పెరంకొండ మనోహర్ ఉపాధ్యక్షులు ఏటూరి హరి, గణేష్ టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులు, షేక్ మహమ్మద్ భాష, రవిచంద్ర, శ్రీను, గోవర్ధన్, కార్యదర్శిలు, కదిరి హరి, వంశి, కృష్ణ, షేక్ కాజా మురళి, విష్ణు సంయుక్త కార్యదర్శిలు సురేష్, ప్రసాద్, హరి, నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు



**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు, క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ యువ నాయకులు దోమకొండ అశోక్ ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గం 7 వ డివిజన్, 5వ నంబర్ రూట్ లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దోమకొండ అశోక్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాజకీయ పార్టీ ఇవ్వని విధంగా, జనసేన పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ , వారి కుటుంబ సభ్యులకు పెద్దన్నల నిలబడుతున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి 2024లో ఒక అవకాశం ఇవ్వాలని, జనసేన పార్టీకి మీ ఆశీస్సులు కావాలని, క్రియాశీలక సభ్యత్వం తీసుకుని జనసేన పార్టీలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా 7వ డివిజన్ లోని ప్రజలు, జనసేన పార్టీ మద్దతుదారులు పెద్ద ఎత్తున క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారు. 8వ డివిజన్ అధ్యక్షులు మట్టా వివేక్, 8వ డివిజన్ ఉపాధ్యక్షులు అనిల్, 7వ డివిజన్ కమిటీ సభ్యులు బండి ప్రదీప్, పెందుర్తి విజయ్ కుమార్, భాస్కర్, సాదిరెడ్డి శ్రీను గుత్తవల్లి పవన్ సూరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లాభసాటిగా వ్యవసాయ రంగం జనసేనతోనే సాధ్యం

**మనుబోలు గణపతి**

**సర్వేపల్లి (జనస్వరం) :** "ఆంధ్రా అభివృద్ధి – జనసేనతోనే సాధ్యం" కార్యక్రమం 36వ రోజు ముత్తుకూరు మండలం, దమ్మయ్య పాలెం గ్రామంలో జరిగింది. ఆంధ్రా అభివృద్ధి జనసేనతోనే సాధ్యం కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండలం లోని, దమ్మయ్య పాలెం గ్రామంలో జనసేన నాయకులు ఇంటింటికీ చేరి కరపత్రాలు పంచారు. జనసేన నాయకులు మనుబోలు గణపతి మాట్లాడుతూ టీడీపీ హయాంలో, ఇప్పుడు వైసీపీ అధికారంలో మన సర్వేపల్లి నియోజకవర్గం నుంచి వ్యవసాయ శాఖ మంత్రులుగా బాధ్యతలు నిర్వర్తించినా కూడా నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదు. వ్యవసాయ శాఖ నిర్వర్తిస్తూ ఆ శాఖకి న్యాయం చేయలేకపోయారు. కానీ రైతే రాజు అంటారు, కానీ ఈ ప్రభుత్వంలో ఇన్ని ఆత్మహత్యలు ఎలా జరిగాయి? చనిపోయిన కౌలు రైతులకు ఏం న్యాయం చేయలేకపోయారు, కానీ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సినిమాలో సంపాదించిన తన కష్టార్జితాన్ని 3000 మంది చనిపోయిన కౌలు రైతు కుటుంబా లను ఇంటికి లక్ష రూపాయలు చొప్పున ఇచ్చి ఆదు కున్నాడు. రైతులకు న్యాయం చేసే ఇలాంటి నాయ కుడిని వదులుకున్నామంటే వ్యవసాయ రంగం ఎప్పుయికి అభివృద్ధి చెందదు. జనసేనపార్టీ అధికా రంలోకి వస్తే లాభసాటిగా వ్యవసాయ రంగం మెరుగైన పారిశ్రామిక విధానాన్ని అమలు



చేస్తుం దని తెలియజేసారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి, ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో జరిగి ంది. తాండ్ర శ్రీను, సతీష్ గౌడ్ పాల్గొన్నాడు.

# క్రియాశీలక పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, క్యాలెండర్ ఆవిష్కరణ



**హుజూర్ నగర్ (జనస్వరం) :** నేరేడు చర్ల మండలం, జాన్ పహాడ్ రోడ్‌లో గల జేపీఎస్ ఆటో యూనియన్ వారికి జనసేన పార్టీ క్రియాశీలక పార్టీ సభ్య త్వం గురించి హుజూర్ నగర్ నియోజకవర్గ కార్యనిర్వహకులు సరికొప్పుల నాగేశ్వరరావు వివరించారు, ఆయన మాట్లాడుతూ ఈ క్రియాశీలక సభ్యత్వం వలన ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5 లక్షల రూపాయలు మరియు గాయపడిన వారికి 50 వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని తెలి పారు. నిత్యం వాహనాలతో ప్రయాణం చేసే వారికి క్రియాశీలక పార్టీ సభ్య త్వం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. అనంతరం వారితో కలిసి జనసేన పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించి క్రియాశీలక సభ్యత్వం నమో దు చేయించారు. ఈ కార్యక్రమంలో సాయి, చరణ్, మధు, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, నరసింహనాయుడు, జహంగీర్, వెంకటేష్, శ్రీను, అంజి, జేపీఎస్ ఆటో యూనియన్ సభ్యులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన మత్స్యకార ఉపాధి నైపుణ్య శిక్షణా కేంద్రం ప్రారంభం



**ఎచ్చర్ల (జనస్వరం) :** ఎచ్చెర్ల నియోజకవర్గం యువ శక్తి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ 200000 సహకారంతో "జనసేన మత్స్యకార ఉపాధి నైపుణ్య శిక్షణా కేంద్రం"ను కుందు రాజశేఖర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ ప్రారంభించారు. జనసేన మత్స్యకార ఉపాధి నైపుణ్య శిక్షణా కేంద్రం ప్రారంభం మత్స్యకార యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యువ శక్తి సభలో జనసేన పార్టీ అధ్యక్షులు ఇచ్చిన మాట ప్రకారంగా నిర్మించారు. ఈ కార్యక్రమంలో కాంతిశ్రీ, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ మూగి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా విశ్వక్షేన్, కొచ్చర్ల సర్పంచ్ గోవింద్ రెడ్డి, ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి పెడదా రామ్మోహన్, అర్జున్ భూపతి, వడ్డాడ శ్రీనివాసరావు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణకారులకు రూ.10 లక్షల రుణం ఇవ్వాలి

**కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు సిటీ (జనస్వరం) :** జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 279వ రోజున 47వ డివిజన్ కామాటి వీధిలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ తదనంతర పరిస్థితుల నేపథ్యంలో నెల్లూరు నగరంలో నివసిస్తున్న అనేకమంది స్వర్ణకారుల బ్రతుకులు కొలిమిలో కాలుతున్నాయన్నారు. ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ జీవితాల్లో మార్పు రావడానికి ప్రభుత్వమే ఓ దారి చూపాలని స్వర్ణకారులు కోరుతున్నారన్నారు. విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అర్హులైన వారికి ఆర్థిక సాయం చేయాలని, నిధులు కేటాయించి స్వర్ణకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. స్వర్ణకారులకు వృత్తి నైపుణ్యతను పెంపొందించుకునేందుకు ప్రభుత్వం సహకరించాలన్నారు. మల్టీ నేషనల్ కంపెనీలు ప్రవేశించాక నూతన డిజైన్లను రూపొందిస్తున్నాయని, అధిక వ్యయం కారణంగా పేద స్వర్ణకారులు ఈ టెక్నాలజీని అందుకోలేక పోతున్నారని, కనుక స్వర్ణకారులకు ప్రభుత్వం 10 లక్షల రూపాయల వరకు రుణ సౌకర్యం కల్పించి వారి పురోగతికి తోడ్పడాలని అన్నారు. నెల్లూరు నగరంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని, వైసీపీ ప్రభుత్వం తాము అడిగిన వాటిపై చిత్తశుద్ధిగా వ్యవహరించకుంటే, వచ్చే ఎన్నికల్లో అందరి ఆశీస్సులతో గెలిచి పవనన్న ద్వారా ఈ సమస్యలను పరిష్కరిస్తానని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ ఫోల్ కోసం ఆర్థిక సాయం



**ధర్మవరం (జనస్వరం) :** సేవ్ ధర్మవరం కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి స్థానిక సిపిఐ కొట్టాల పరిసర ప్రాంతాల్లో ఇటీవల పర్యటించారు. ప్రజల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకున్న జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్ రెడ్డి సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా తన నివాసంలో సిపిఐ కొట్టాలకు చెందిన రంగం రామాంజనమ్మ ఇంటిలో విద్యుత్ సౌకర్యం లేదని చిలకం మధుసూదన్ రెడ్డికి తెలియజేసింది. దీంతో సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా మీ సొంత ఖర్చుతో విద్యుత్ పోల్‌ను ఏర్పాటు చేయించుకుంటే విద్యుత్ సౌకర్యాన్ని కల్పిస్తామని విద్యుత్ అధికారులు సమాధానం ఇచ్చారు. దీంతో చిలకం మధు సూదన్ రెడ్డి తన నివాసంలో రంగం రామాంజనమ్మ దంపతులకు రూ.10 వేలను అందజేసి అవసరమైతే మరింత ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు.

# గుడివాడలో క్రియాశీలక 3వ విడుత సభ్యత్వ నమోదు



**గుడివాడ (జనస్వరం) :** గుడివాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఏ పార్టీలో లేని విధంగా కార్యకర్తల శ్రేయస్సు కోసం పవన్ కళ్యాణ్ పెట్టారని అలాంటి నాయకుడికి మేమందరం కార్యకర్తలు అవడం చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయలేనిది మన జనసేన పార్టీ ప్రతి కార్యకర్త బాగుండాలని ఆలోచనతో కేవలం 500 రూపాయలు కడితే ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా జనసేన పార్టీ ఇస్తుందని తెలియజేశారు. గుడివాడ పట్టణంలో అనేక వార్డులు పర్యటించి ఇంటిం టికి తిరుగుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు ఆలోచనలు ప్రజలకు తెలియజేయడంతో యువకులు మహిళలు సభ్యత్వం తీసుకున్నారన్నారు. అలాగే ఆసక్తి ఉన్న వారు మమ్మల్ని సంప్రదించి జనసేన పార్టీ సభ్యత్వం తీసుకుని పార్టీని బలపర్చాలన్నారు. పవన్ కళ్యాణ్‌ని 2024లో ముఖ్యమంత్రి చేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మీరా షరీఫ్ అయ్యప్ప చరణ్ సురేష్ జగదీష్ జనసైనికులు పాల్గొన్నారు.

# గాయపడిన జనసైనికుడికి ఆర్థిక సాయం



**రాజుపాలెం (జనస్వరం) :** అనుపాలెం గ్రామంలో గత ఆరు నెలల క్రితం యాక్సిడెంట్ అయిన వీర్ల విష్ణు సాయిని పరామర్శించి తన వంతు సహాయం గా రూ.5000లు ఆర్థిక సాయం అందించిన బొర్ర వెంకట అప్పారావు. ఎవరి కి కష్టం వచ్చినా జనసేనపార్టీ ముందు ఉంటుందని, జనసేన పార్టీ అన్నీ విధా లుగా సహాయ పడుతుందని తెలియజేశారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఏ పార్టీలో లేని విధంగా కార్యకర్తల శ్రేయస్సు కోసం పవన్ కళ్యాణ్ పెట్టారని అలాంటి నాయ కుడికి మేమందరం కార్యకర్తలు అవడం చాలా గర్వంగా ఉందని తెలియ జేశారు. చరిత్రలో ఏ రాజకీయ పార్టీ చేయలేనిది మన జనసేన పార్టీ ప్రతి కార్యకర్త బాగుండాలని ఆలోచనతో కేవలం రూ.500లు కడితే ఐదు లక్షల ప్రమాద బీమా పార్టీ ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో కుదేలైన చిరు వ్యాపారస్తులు

**- పవనన్న ప్రజాబాటలో జనసేనపార్టీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి**

**నెల్లూరు సిటీ, (జనస్వరం) :** నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా, నిరాటంకంగా జరుగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం 281వ రోజున 47వ డివిజన్ కామాటి వీధిలో జరిగింది. ఇక్కడ ప్రతి ఇంటికీ వెళ్ళిన కేతంరెడ్డి ప్రజల సమస్యలను అధ్యయనం చేసి అండగా నిలబడతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల పాటు కోవిడ్ ఇబ్బందులు తదనంతర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రోత్సాహకాలు, సాయం లేకపోవడంతో చిరు వ్యాపారస్తులు అనేకమంది కుదేలయ్యారన్నారు. ఏ ఒక్కరిని పలుకరించినా అప్పుల బాధలు చెప్తున్నారన్నారు. కొందరికి బ్యాంకుల్లో అప్పుల కోసం ఐటీ దాఖలు చేసినట్లు చూపితే, దాన్ని సాకుగా చూపి రేషన్ కార్డులు రద్దు చేసి సంక్షేమ పథకాలు కూడా రాకుండా చేసారన్నారు. ప్రజలను అన్ని రకాలుగా మానసిక వేదన లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఇది అని అన్నారు. పవన్ కళ్యాణ్ ఇటువంటి అంశాలన్నింటిని దృష్టిలో పెట్టుకునే షణ్ముఖ వ్యూహాన్ని రూపొందించారని, పవనన్న ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి మంచి రోజులు వస్తాయని కేతంరెడ్డి వినోద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# 7 ప్రధాన దేవాలయాలలో రూ.వందల కోట్ల పచారి సరుకులు దోపిడి

- జగన్ ప్రభుత్వం హిందూ దేవాలయాలను దోచుకుంటుంది
- దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవాదాయ శాఖ అధికారులు కనుసన్నుల్లోనే జరుగుతున్నాయి
- 7 ప్రధాన దేవాలయాలకు కేవలం ఇద్దరు కాంట్రాక్టర్ 1 మణికంఠ, 2. రాజేష్ - రూపేష్ సంస్థలు
- ఏడాదికి 125-150కోట్లు ఈ కాంట్రాక్టర్లు రిటైల్ రేటు పై 25 శాతం లాభాలు వేసుకుని కొట్టేస్తున్నారు
- ఇంత అవినీతి, దోపిడీ జరుగుతుంటే నిఘా విభాగం ఏం చేస్తుంది?
- ఆలయాల్లో జరుగుతున్న కుంభకోణాలపై స్వామిజీలు స్పందించాలి
- వైసీపీ ప్రభుత్వాన్ని నిలదీయాలి
- జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర అధ్యక్షుడు, పశ్చిమ నియజకవర్గ ఇంఛార్జి పోతిన వెంకట మహేష్




**విజయవాడ, (జనస్వరం) :** 7 ప్రధాన దేవాలయాలలో రూ. వందల కోట్ల పచారి సరుకులు దోపిడికి గురౌతున్నాయని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షుడు, పశ్చిమ నియజకవర్గ ఇంఛార్జి పోతిన వెంకట మహేష్ అన్నారు. శుక్రవారం జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో ఏడు ప్రధాన ఆలయాల్లో పచారీ సరుకుల కాంట్రాక్టు లో ఐదు వందల నుంచి ఆరువందల కోట్ల దోపిడీ జరుగుతుందని, సీఎం జగన్ మీ పాలనలో హిందు దేవాలయాలను కాంట్రాక్టర్లు నిబంధనలు మార్చి యథేచ్ఛగా దోచుకుంటున్నారని, మంత్రి కొట్టు సత్యనారాయణ దేవాదాయ శాఖ ముఖ్య అధికారులు కమిషన్లు తీసుకొని కాంట్రాక్టర్లకు హిందు దేవుళ్ళ సొమ్మును దోచిపెడుతున్నారని, వైసిపి నాయకులు, దేవాదాయ శాఖ మంత్రి కనుసన్నల్లో ఈ అక్రమాలు చేస్తున్నారని, జగన్ ప్రోత్సాహం లేకుండా ఈ దోపిడీ సాధ్యమా? అని, ఆరు వందల కోట్ల కుంభకోణం చేశారంటే వైసిపి పెద్దల సహకారం ఉందని, 2016 లో అప్పటి కమిషనర్ అనురాధ జారీచేసిన ఒక సర్కులర్ (జీఓ కాదని) 10 కోట్ల రూపాయల టర్నోవర్ నిబంధనను అడ్డం పెట్టుకొని పచారి సరుకుల కాంట్రాక్టర్లు 500 నుంచి 600 కోట్ల రూపాయల ఏడాదికి సరఫరా చేస్తున్నా రని, వైసిపి కాంట్రాక్టర్లుకు దోచి పెట్టడానికి పది కోట్ల టర్నోవర్ నిబంధన తెచ్చారని, గతంలో ఐదు కోట్ల నిబంధ నను ఎందుకు మార్చారని, 500 నుంచి 600 కోట్ల పచా రీ సరుకులు సరఫరా చేసేది 7 ప్రధాన దేవాలయాలకు కేవలం ఇద్దరు కాంట్రాక్టర్ మాత్రమేనని, వారిలో ఒకరు రాయలసీమ ప్రాంతానికి చెందిన రాజేష్, రూపేష్ చెందిన సంస్థలు, రెండవది కృష్ణ - గోదావరిలకు చెందిన మణి కంఠ ఎంటర్ప్రైజెస్ అని, ఈ ఇద్దరు కాంట్రాక్టర్లు కోసం నిబంధనలు మార్చింది వాస్తవమని, హోల్ సేల్ రేట్లకు కాకుండా రిటైల్ రేటు పై 25 శాతం లాభాలు వేసుకుని సరుకులు సరఫరా చేస్తున్నారని, ఒక యేడాది కి 125-150కోట్లు ఈ కాంట్రాక్టర్లు కొట్టేస్తున్నారని, ఇదంతా జగ న్ ఆదేశాలతో దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్య నారాయణ ప్రోత్సహిస్తున్నారని, రివర్స్ టెండరింగ్ కూడా పెద్ద బూటకం అది పేరుకేనని, గతంలో విజయవాడ అమ్మవారి ఆలయంలో కూరగాయల కాంట్రాక్టు విషయంలో విజయవాడ రైతు బజార్ రేట్లకు టెండర్లు పిలిచారు దీనిపై కమిషన్ కార్యాలయం ఎంక్వయిరీ చేసి రైతు బజార్ రేట్ల కన్నా 15 శాతం తక్కువ ఉండే లాగా కాంట్రాక్ట్లను ఖరారు చేశారని, ఈ కాంట్రాక్టు నెలకు కేవలం మూడు లక్షలు అని, మరి ఇప్పుడు పచారీ సరుకుల కాంట్రాక్టు విషయంలో ఈ విధంగా ఎందుకు ఎంక్వయిరీ చెయ్యకుండా నిబంధనలకు వ్యతిరేకంగా టెండర్ల ఖరారు చేస్తున్నారో మంత్రి కొట్టు సత్యనారాయణ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏడు ప్రధాన దేవాలయాల్లో పచారీ సరుకుల రేట్ల సరఫరా విషయంలో పెద్ద ఎత్తున వ్యత్యాసం ఉందని, ఈ ముగ్గురు ప్రధాన కాంట్రాక్టర్లు సరఫరా చేసే సరుకులు నాణ్యత లేనివేనని, సరుకులు దిగుమతి చేసుకునే టైంలో అక్కడికి ఎవ్వరూ క్వాలిటీ టెస్టింగ్ చేయరని, విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ అసలు కళ్ళు మూసుకొని పని చేస్తుందని, వాళ్ల నిఘానేత్రం మూసుకుపోయిందని, క్వాలిటీస్ టెస్టింగ్ సర్టిఫికెట్ కూడా సదర్ కాంట్రాక్టర్లే తెచ్చి ఆలయంలో ఇచ్చేస్తారని, అన్నవరం, సింహాచలం, ద్వారకా తిరుమల, దుర్గగుడి కి ఒకే కాంట్రాక్టర్ వేర్వేరు ధరలతో 75 రకాల సరుకులు ఇస్తున్నారాని, అధికారులు కళ్లు మూసుకుని పని చేస్తున్నారని, భక్తులు ఆలయాలకు ఇచ్చే కానుకలు, డబ్బులను ఇటువంటి కాంట్రాక్టర్లు కు దోచి పెడతారా అని ? వందల కోట్లు కొట్టేస్తే అలయాల అభివృద్ధి ఎలా చేస్తారని, స్వామిజీలు కూడా ఆలయాల్లో జరుగుతున్న కుంభకోణాలపై స్పందించి సిఎం జగన్ ప్రభుత్వాన్ని నిలదీయాలని, ఇకనుంచి అయినా అనుమతి ఇచ్చే ఈ కాంట్రాక్టు వ్యవస్థను మార్చాలని, 75 రకాల సరుకులను పది మందికి ఇచ్చేలా నిబంధనలు మార్చాలని, ప్రభుత్వం స్పందించకుంటే జనసేన ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో అమ్మవారి ధార్మిక సేవ మండలి సభ్యులు శానంపూడి శిరీష, తమ్మిన రఘు, కార్మికొండ శివరామకృష్ణ నాయకులు పులి చేరి రమేష్, అగ్రహారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుల కుటుంబాలకు పరామర్శ



**పొందూరు, (జనస్వరం) :** పొందూరు మండలం పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న జనసైనికులు కుటుంబాలను ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు పరామర్శించారు. అందులో భాగంగా వెన్నెముక నొప్పితో బాధపడుతున్న నందివాడ గ్రామ జనసైనికుడు పిసిని అప్పలనాయుడు నాన్నని, కాలు నొప్పితో బాధపడుతున్న లైదాం గ్రామ జనసైనికుడు దినేష్ ని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొందూరు మండల నాయకులు యలకల రమణ, కొంచాడ చిన్నమనాయుడు, రాంబాబు, లక్ష్మణ్, శ్రీరామ్, రాజు, గ్రామ జన సైనికులు పాల్గొన్నారు.

## “ఆంధ్రా అభివృద్ధి - జనసేనతోనే సాధ్యం”

**సర్వేపల్లి (జనస్వరం) :** ముత్తుకూరు మండలం, బలిజ పాలెం బిట్ 1 గ్రామంలో జరిగింది. ఆంధ్రా అభివృద్ధి జనసేనతోనే సాధ్యం కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు మండలంలోని, బలిజ పాలెం గ్రామంలో జనసేన నాయకులు ఇంటింటికీ చేరి కరపత్రాలు పంచారు. జనసేన నాయకులు మనుబోలు గణపతి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి జరగాలన్నా, నిత్యావసర వస్తువుల రేట్లు తగ్గాలన్నా, జనసేన పార్టీ అధికారంలోకి రావాలని కోరారు. రాబోవు సాధారణ ఎన్నికలలో జనసేన పార్టీ గుర్తు గాజుగ్లాసు కు ఓటు వేసి జనసేన పార్టీని గెలిపించి పవన్ కళ్యాణ్‌ని సీఎంని చేసుకుందామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి, ముత్తుకూరు మండల అధ్యక్షుడు మనుబోలు గణపతి ఆధ్వర్యంలో జరిగింది. తాంద్ర శ్రీను పాల్గొన్నాడు.



## గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసీపీ గూండాల దాడి అప్రజాస్వామికం

- జనసేన పార్టీ ఏలూరు ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు



**ఏలూరు, (జనస్వరం) :** కృష్ణాజిల్లా గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసీపీ గూండాల దాడి అప్రజాస్వామికమని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జనసేన పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు ఖండించారు. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలు ప్రజాస్వామ్య పరిపాలనలో ఉన్నారా? లేక గుండాల పరిపాలనలో ఉన్నారా? గన్నవరం టిడిపి కార్యాలయంపై, వైసిపి గుండాల దాడి ప్రస్ఫుటం చేస్తోందన్నారు. పార్టీ కార్యాలయం అంటే, దేవాలయం లాంటిదని ఒక అసెంబ్లీ, ఓ పార్లమెంట్ భవనం లాంటిదని, ఇటువంటి పార్టీ కార్యాలయాలపై దాడులకు ఎగబడి, కార్యాలయాలను, అక్కడున్న వాహనాలను తగులబెట్టి, పార్టీ కార్య కర్తలపై దాడులకు ఎగబడి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారు అన్నారు. మాకే ఓటేయాలి, మా పార్టీ జెండాని పట్టుకోవాలని, రాష్ట్రంలో ఉన్న పౌరులను భయకంపితులను చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలోకి తొక్కి, న్యాయ వ్యవస్థను లెక్కచేయకుండా, నేను చేసిందే చట్టం, నేను రాసిన రాజ్యాంగమే అమలు కావాలని, పోలీసు వ్యవస్థను తమ చెప్పు చేతల్లో పెట్టుకొని, ఇష్టరీతిగా దాడులు చేస్తూ ఈ రాష్ట్రాన్ని ఎటువైపు తీసుకు వెళుతున్నాడని ప్రజలు గమనిస్తున్నారన్నారు. దాడి జరిగిన ప్రాంతాన్ని రాష్ట్ర డిజిపి పరిశీలించి గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడికి గుండాలను ప్రోత్సహించిన వైసీపీ నాయకులపై, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, పోలీస్ యంత్రాంగాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు హెచ్చరించారు.

## ఆముదాలవలసలో జనసైనికుల ఆత్మీయ సమావేశం

**ఆముదాలవలస (జనస్వరం) :** నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం కోసం లచ్చయ్యపేట గ్రామంలో జనసేన ఎంపీటీసీ సిక్కోలు. విక్రమ్ ప్రతి ఒక్క యువకుడికి వివరించడం జరిగింది. క్రియాశీలక సబ్యత్వం ప్రతి యువకుడు వినియోగించికోవాలని ప్రమాదం జరిగేటప్పుడు మనకి ఒక పెద్ద కొడుకుగా అధినేత కళ్యాణ్ అండగా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్వేష్, మహేష్, గిరిబాబు, ఉపేంద్ర, పవన్, గణేష్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



## నాడు నేడు పేరుతో స్కూళ్ళకి రంగులు వేస్తే చాలా.. చదువులు చెప్పే ఉపాధ్యాయులు అక్కర్లేదా..? : గునుకుల కిషోర్



**నెల్లూరు (జనస్వరం) :** నాడు నేడు వైసిపి నాయకుల సంపాదనకా రేపటి బిడ్డల భవిష్యత్తుకా..? కాంట్రాక్టుల పేరుతో లక్షలు వెనకేసుకుంటున్న వైసిపి నాయకులు ఉపాధ్యాయులకు కనీసం వేతనాలు చెల్లించలేకున్నారా..? అంటూ జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ కందమూరులోని ఎస్సీ కాలనీ ఎంపిపి విద్యార్థులు కోరుతున్నారు. గత ఒకటిన్నర సంవత్సరాలుగా పాఠశాలలో విద్యను బోధించేందుకు ఉపాధ్యాయులు లేరని,స్థానిక యువకులే పిల్లలకు పాఠాలు నేర్పిస్తున్నారు. స్థానిక జనసేన కార్యకర్తల సమాచారం మేరకు అక్కడకు వెళ్లిన గునుకుల కిషోర్ పిల్లలను భోజనం వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా స్థానికులు ఎంత చెప్పినా కూడా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేని విద్యను బోధించడానికి ఉపాధ్యాయులను సమకూర్చడం లేదు. నాడు నేడు పేరుతో లక్షల సంపాదిస్తున్న వైసిపి నాయకులు ఒక ఉపాధ్యాయుని పెట్టి పిల్లకు విద్య కల్పించలేకపోయారు. రాష్ట్రాన్ని ప్రగతిపథం లో ఉరకలు వేయిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో కనీస విద్యను కూడా అందించలేక ఉంది. ఈ విషయమై డీఈఓని, కలెక్టర్‌ని సంప్రదించి ఫిర్యాదును ఇస్తామన్నారు. అప్పటికి స్పందించకపోతే కందమూరు నుంచి కాలినడకన వచ్చి కలెక్టర్‌కి అర్జీ ఇస్తామని గునుకుల కిషోర్ తెలి పారు. పిల్లలకి విద్య నేర్పించడం ప్రాథమిక హక్కు ఈ విషయాన్ని విస్మరించిన వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ఉంది. జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ప్రజలకు ఉచిత విద్య వైద్య సౌక ర్యాలు సమకూర్చినప్పుడు అభివృద్ధి అనేది దానంతట అదే వస్తుంది అనీ జనసేన ప్రభుత్వం ఏర్పడితే నాణ్యమైన విద్య వైద్య సౌకర్యాలు ఉచితంగా ప్రభుత్వం తరపున కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈసారి ప్రజా ప్రభుత్వం జనసేన పార్టీకి అవకాశం ఇచ్చి పవన్ కళ్యాణ్‌ని గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్‌తో పాటు స్థానికులు ప్రసాద్, మస్తాన్, నాయకులు పాల్గొన్నారు.